## కథ

“ఆ చీరెందుకు కట్టుకున్నావ్? నాకు ఆ కలరంటే ఇష్టం లేదని నీకు తెలీదూ?” చిరాగ్గా అన్నాడు రాకేష్.

# అందం

తనకెంతో ఇష్టమైన లెమన్ ఎల్లో కలర్ క్రేప్‌సిల్క్ చీర, అదే రంగు బ్లౌజ్ వేసుకొని భర్త వెంట సినిమాకు బయల్దేరిన మౌనిక భర్త మాటలకి మ్రాన్పడి పోయింది.


తనెంతో మనసుపడి కొనుక్కున్న చీర అతడికి నచ్చదు. తన అభిరుచులు, అభిప్రాయాలూ అతడికిష్టం ఉండదు.

ఆ మాటకొస్తే అతడు వేసుకున్న డ్రస్ కలర్ తనకి నచ్చలేదని తనకి ఆ డ్రస్ ఇష్టం ఉండదని తెలిసీ తనతో బైటకొచ్చినప్పుడు అతడు ఆ డ్రస్సే వేసుకుంటాడు. ఐనా తనేం అబ్జక్షన్ పెట్టలేదే!

‘భార్యాభర్తలైనంత మాత్రాన ప్రతి విషయానికీ ఒకరి ఇష్టప్రకారం ఇంకొకరు నడుచుకోవాలనే రూలేం లేదు. కుటుంబానికి సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు తప్ప మిగిలిన విషయాల్లో రాజీ పడిపోవాల్సిన అవసరమూ లేదు’ ఇది తన సిద్ధాంతం.

అందుకే అతడు సిగరెట్లు తాగినా తనకా వాసన పడకపోయినా ఎలాగో సర్దుకుంది కానీ అతడిని సిగరెట్లు మానేయమని ఆంక్షలు పెట్టలేదు. కాకపోతే అవి తాగడంవల్ల ఒళ్ళు, జేబులూ గుల్ల అవుతాయని చెప్పి చూసింది.

అందుకతడు “నా సంపాదన నా ఇష్టం వచ్చినట్టు ఖర్చు చేస్తా సిగరెట్లు ఏం ఖర్మ దర్జాంగా మందే కొడతా” అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు.



“ఇంకా అలా ఆలోచిస్తూ నిలబడ్డావే. త్వరగా వెళ్ళి ఆ లైట్ పింక్ ఆర్గండీ చీర కట్టుకురా. మొహాన అంత పెద్ద బొట్టేంటి అమ్మవారిలాగా! మొహం కడుక్కుని చిన్న బొట్టు పెట్టుకురా” ఆజ్ఞాపిస్తున్నట్టే అన్నాడు రాకేష్.

“ఆ లైట్ పింక్ శారీ ఐతే బాగుంటుందా నాకు” కొంచెం అసహనంగానే అంది మౌనిక.

పగలబడి నవ్వాడు రాకేష్. “అసలు ప్రపంచంలో ఏ రంగు చీరా నీకు నప్పదు. నాకు లైట్ పింక్ కలరంటే ఇష్టమని నిన్నా చీర కట్టుకోమన్నాను కానీ నువ్వా చీర కట్టుకుంటే అప్సరసలా మెరిసిపోతావని కాదు”

మౌనికకి అవమానంతో మొఖం ఎర్రబడింది.

తను రంగు తక్కువని రోజుకో పదిసార్లు గుర్తు చేయందే నిద్రపట్టదు రాకేష్‌కి.అతడికి తగిన సమాధానం చెప్పాలనిపించినా ఇంక మాటలు పెంచి గొడవ పడడం ఇష్టం లేక అతడు చెప్పినట్టే చీర మార్చుకోడానికి లోపలి కెళ్ళింది మౌనిక.రాకేష్ తృప్తిగా నవ్వుకున్నాడు. ఆఫీసర్ రాంక్‌లో ఉన్న తన భార్య తన మాటకి ఎదురు చెప్పకుండా అలా తనకి లొంగి ఉండడం అతనికెంతో ఆనందాన్నిచ్చింది.

లైట్‌పింక్ చీరకట్టుకుని అద్దంలో తన ప్రతిబింబం చూసుకుంది మౌనిక.

“మౌనీ నువ్వు అందగత్తెవి కాకపోయినా అనాకారివి కాదు. తెలుపు రంగు చాయ తక్కువే అనుకో అయితే మాత్రం నల్లటి నలుపు కాదుగా” అద్దం నిశ్చలంగా మాట్లాడింది.

“మరి రాకేషెందుకు ప్రతి విషయానికీ నేను నల్లగా ఉంటానని దెప్పుతాడు? పెళ్ళిచూపుల పేరుతో ఒకటికి నాలుగుసార్లు నన్ను శల్యపరీక్ష చేశాకేగా పెళ్ళి చేసుకున్నాడు.”

“పిచ్చి మౌనీ..వాడొక శాడిస్టు. నిన్ను కించపరుస్తూ మాట్లాడడమే వాడి ఆనందం” అద్దంలో తన ప్రతిబింబం మళ్ళీ మాటలాడింది.

నిర్లిప్తంగా భర్త వెంట సినిమాకి బయలుదేరింది మౌనిక. సినిమా చూస్తోంది మాటికానీ రాకేష్ ప్రవర్తనకి ఆమె మనసంతా చిరాగ్గా అనిపించింది. దానికి తోడు సినిమా కూడా అలాగే ఉంది. మహిళా లోకాన్ని ఉద్ధరించే సినిమా అని అడ్వర్‌టైజ్ చేస్తే అదేంటో చూసి తరిద్దామని వచ్చింది సినిమాకి.

అందులో హీరోయిన్- పతియే ప్రత్యక్షదైవం, ఇంటి పని, వంటపనే జీవితం అనుకునే వెర్రిమాలోకం. ఆ వెర్రి హీరోయిన్ తనకి పిల్లలు పుట్టే యోగ్యత లేదని డాక్టరు తేల్చి చెప్పినప్పుడు తన వలన భర్తకి అన్యాయం జరిగిపోయిందని కుమిలికుమిలి ఏడుస్తుంది. భర్తకో వంశాంకురం అందించడానికి దానికి అమోఘమైన ప్లాన్ వేస్తుంది. భర్త దగ్గరికెళ్ళి “ఏమండీ మీరు నాకో వరమివ్వరూ” అంటుంది.

అందుకా పతిదేవుడు భార్య అడిగే విషయమేమిటో తెలుసుకోకుండానే “తప్పకుండా! నువ్వడిగితే నే కాదంటానా” అంటాడు. వెంటనే ఆ హీరోయిన్ “మీరు నా తృప్తికోసం రెండోపెళ్ళి చేసుకోవాలి. లేకపోతే నా మీద ఒట్టే” అంటుంది. అలా ఒట్టు సెంటిమెంట్‌తో భర్తని దెబ్బకొట్టాక ఇహ తన మొగుడికి పెళ్ళి సంబంధాలు చూడడం మొదలుపెడుతుంది. చివరికి ఓ అమ్మాయిని చూసి ముచ్చటపడి మొగుడికిష్టం లేకపోయినా బలవంతంగా రెండోపెళ్ళి చేస్తుంది. ఆ పెళ్ళి పందిట్లోనే తను విషం మింగి భర్త చేతుల మీదుగా చచ్చిపోతుంది.

సినిమా పూర్తవగానే తను కూర్చున్న వరుసలోని కొందరాడవాళ్ళు ఆ హీరోయిన్ త్యాగానికి చలించిపోయి కళ్ళు తుడుచుకోవడం చూసింది మౌనిక. ఆ సినిమా అయ్యాక మనసులో చిరాకు మరింత పెరిగింది మౌనికకి. అందులో మహిళలని ఉద్ధరించే అంశమేమిటో ఎంత ఆలోచించినా బోధపడలేదు తనకి. ఒక్క విషయం మాత్రం బాగా అర్థమైంది.

లోకంలో పిల్లలు పుట్టని భార్యలంతా వాళ్ళ భర్తల చేత ఒట్లు పెట్టించుకుని వాళ్ళకి

రెండో పెళ్ళి చెయ్యాలన్నమా ఖర్మగాలి ఆ రెండోపెళ్ళాలి కూడా వంశాంకురాలు పుట్టకపోతే ఏం చెయ్యాలి? మ ఆ రెండో భార్యలందరూ భర్తల చేత ఒట్లు పెట్టిం చుకొని భర్తలకి మూడోపెళ్ళి ..పెళ్ళి పందిట్లో ఈ రెండో భ ర్యలందరూ విషం మింగి చచ్చిపోవాలి..ఇలాంటి కథ సిన ఆ రచయితని పొడి రెయ్యాలన్నంత కోపం వచ్చింది మౌనికకి.

అసలు స్త్రీ సమస్యలని ఒక ళ్ళ పరిష్కరించమేమిటి? వాళ్ళ సమస్యలని పరిష్కరించు కునే శక్తి వారికుంది.

ఇంటికొచ్చాక అన్నాడు కేష్ "సినిమా చాలా బాగుంది కదూ".మౌనిక మాట్లాడ లేదు. ఆ సినిమానే కాదు ఏ వి యమైనా తన అభిప్రాయాలు ప్తే విని అర్థం చేసుకునే శక్తి అతడికి లేదు సినిమా చూశాక వచ్చిన నెప్పితో రాత్రంతా నిద్ర సరిగా పట్ట ను మౌనికకి. తెలతెలవార ుండగా కొద్దిగా కునుకు పట్టింది. లే సరికి బాగా ఆలస్యమయిం వంట ప్రయత్నం మొదలుపెట్టింది.

★★

"కూర వెయ్యి" కంచం అన్నాన్ని కెలుకుతూ అన్నా ప రాకేష్.

"వెయ్యలేదు" జడ అల్లుక ుటూ అంది మౌనిక.

"ఏం..ఎందుకనీ?"

"టైము లేదు. ఇవాళ లే సరికే లేటయింది" లంచ్ బా సర్దుకుంది మౌనిక. ఇంకో ప నిమిషాల్లో బస్టాండుకి చేరు కపోతే పదింటికల్లా ఆఫీసుల ఉండడం అసంభవం. చాలా ఆకలేస్తోంది. కానీ టిఫిన్ తినే ం కూడా లేదు తనకి. రాకేష్ స్కూటర్ మీద డ్రాప్ చేస్తే బ ందు వరకూ నడకా టైంకి రాని బస్సు కోసం పడిగాపుల తప్పుతాయి. కానీ అడిగి లేదనిపించుకోవడం మౌనికకి ఇష్టం లేదు. ఫ్రిజ్‌లోంచి నీళ్ళ బాటిల్ తీసుకొని కడుపు ంపుకుంది.



"ఇలా మడత నలగని చీ కట్టుకుని తయారై వెళ్ళ దానికి టైం ఉంటుంది కానీ వె గుడికి కూర వండాలంటే మాత్రం టైం ఉండదన్నమాట'

ఆమె వెనకగా వచ్చి అన్నా ప రాకేష్.

"ఛ ఏం మనిషి..భార్య ు తినకుండా వెళ్ళిపో తోందనే బాధ కూడా లేదు' విసుగ్గా అనుకుంటూ హ్యాండ్ బాగు తగిలించు ని చెప్పులేసుకుంది మౌనిక.

అతడు గుమ్మానికడ్డంగా ిలబడ్డాడు. "నేనడిగిం దానికి సమాధానం చెప్పు"

"నాకు టైమయిపోతోంది ముందు అడ్డం లేవండి"

"ఇంత బాగా తయారై వె ్తున్నావ్ ఎవడిని ఆనం దపెట్టడానికి?"

"బయటికెళ్ళేటప్పుడు ఎ రైనా తయారై వెడతారు. ఈ విషయానికి రాద్ధాంతం చే ్తారెందుకు?"

రాకేష్ హేళనగా నవ దు "ఎలకతోలు తెచ్చి ఎన్నాళ్ళు ఉతికినా అన్నట్టు ల్లగా ఉన్నవాళ్ళు ఎంత బాగా తయారైనా వాళ్ళు ఎవ ి ఆకర్షించలేరు" మౌనిక కోపంగా అతడిని పక్కకు తో విసవిస నడుచుకుంటూ వెళ్ళి యింది.

"ఎంత పొగరే నీకు" పళ్ళ పటపటలాడిస్తూ అన్నాడు రా ష్.

★★

యాంత్రికంగా పని చే ్తుందే కానీ మౌనిక మ ా పొద్దున్న జరిగిన సంఘటన చుట్టూ పరిభ్రమిస్తోంది. అతన్ని ఎన్నాళ్ళిలా భరించా కన్నతల్లితో అతడి ప్రవర్తన గురించి పెళ్ళయిన కొత్తల్లోనే చెప్పింది. కానీ తన తల్లి తనదే తప్పంటుందేంటి? అతడికిష్టమైనట్టు నడుచుకొని అతడు కొట్టినా తిట్టినా భరించాలట.

"ఓర్పూ, సహనం భగవంతుడు ఆడదానికిచ్చిన వరాలు తల్లీ. నీ సంసారం సుకోవడం నీ చేతుల్లో ఉంది. సహనంతో, నేర్పుతో అతడిని మార్చుకోవాలిగానీ రాన్ని వదిలేస్తే నీ జీవితం ఏమౌతుందో ఆలోచించు" అన్నాడు తండ్రి.

అంతేకానీ నీకు ఏ కష్టం వచ్చినా మేమున్నాం తల్లీ అనే భరోసా తల్లిగానీ తండ్రి ఇవ్వలేదు తనకి. వాళ్ళకి కూతురి సంసారం కన్నా పరువు ముఖ్యం. ఉద్యోగం తనని పోషించుకునే శక్తి ఉన్న తనకే ఇలా ఉంటే పాపం చదువుకోక, సంపాదించు స్త్రీలు భర్తని కాదని బతకగలరా?సంపాదన స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం ఇస్తుందం కానీ తను ఆర్థికంగా కూడా స్వతంత్రురాలు కాదు. నెల తిరిగేసరికి తన సం అంతా అడే తీసుకుంటాడు. బస్సు ఖర్చులకి మాత్రం ఇస్తాడు.

తనలాంటి వారికి ఉద్యోగం ఆర్థిక స్వతంత్రం ఇవ్వదు. ఆర్థికంగా భార్యని దోచుకోడానికి భర్తకో మంచి అవకాశం కల్పిస్తుంది.

ఏ శాస్త్రమైనా, చట్టమైనా భార్యాబిడ్డల్ని పోషించాల్సిన బాధ్యత అన్నది కానీ భార్య కూడా సంపాదించి అదంతా భర్త చేతిలో పొయ్య లేదు.

రాకేష్ లాంటి భర్తల్ని భరించడం వలన తనలాంటి వాళ్ళు దేమీ ఉండదు. అవమానాలూ, ఛీత్కారాలూ జీవితాంతం భరించ తప్ప.

అతడిని కాదని ఒంటరిగా బతికినా తను కోల్పోయేదేమీ లేదు మనిషిగా తన అస్థిత్వాన్ని కాపాడుకోవాలి. అందుకు మైతే అతడితో విడిపోవడానికైనా సిద్ధపడాలి కానీ భార్య ముసుగులో ఉన్న బానిసత్వాన్ని సహించకూడదు. అలా కున్న మౌనిక ఓ నిర్ణయం తీసుకుంది.

★★★

వీధిలో గేటు వంకే చూస్తూ వరండాలో కూర్చున్నాడు రాకేష్. నికి మౌనిక మీద చాలా కోపంగా వుంది. పొద్దున్న తన రుగా తోసేసి వెళ్ళిన దగ్గర్నుంచి మౌనిక ఇంటికి రాగానే ప్రతీకారం తీర్చుకోవాలా అని ఆలోచిస్తున్నాడు.

సాయంత్రం అయింది.

మౌనిక పనిచేసే ఆఫీస్ ప్యూన్ వచ్చాడు. "అమ్మ మీకిమ్మన్నారంటూ" ఓ చీటీ రాకేష్ చేతిలో పెట్టి వె యాడు.విసురుగా చీటీ విప్పి చదువుతున్న రాకేష్ మొహంలో రంగులు మారిపోయాయి.

చూడు రాకేష్-

నీ అడుగులకి మడుగులొత్తుతూ బతికే ఖర్మ లేదు. నేను చదువుకున్నాను. నాకంటూ ఓ వ్యక్తిత్వ స్త్రీని. నా వ్యక్తిత్వాన్ని నీకోసం బలిపెట్టలేను. సహకా చూపించి నీ అహంకారాన్ని మరింత పెంచలేను. కోరుకున్న వైవాహిక జీవితానికి, నిజ జీవితానికి ఎ పొంతన కుదరలేదు. కుదురుతుందని కూడా అ చివరగా ఒకమాట. తెల్లని వాళ్ళంతా అందంగా ఉ మనిషి మంచితనాన్నీ, సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి అందం గీటురాయి కాదు. కులకి అప్లై చేస్తున్నాను. నన్ను నన్నుగా ప్రేమించే వ్యక్తి దొరికితే నిరభ్యంతరంగా చేసుకుంటాను." అతడి కళ్ళముందు నెల తిరిగేసరికల్లా భార్య సంపాదించి తెచ్చే వేలు రెక్కలొచ్చిగాల్లో ఎగురుతున్నట్టు కనిపించింది.

**ఆదుర్తి బాల**

## వెనకపడ్డానా?

ఏమో! అంటోంది కీర్తిరెడ్డి! ఏం పోటీలండీ బాబూ! ఆఫర్స్‌ని ఎగరేసుకుపోతు ు తమ అందచందాలతో, టాలెంట్‌తో. సినిమా లయినా అది పూర్తయ్యే వరకూ హీరోయిన్ మార ా వుంటుందని గ్యారంటీ లేదు ఈ ఇండస్ట్రీలో. నా ాషన్ క్లాస్ వెనకపడిందనే అంటున్నారు. మరి నాకు తెలివితేటలు లేవుకదా! అంటోంది కీర్తి రెడ్డి. ఏమో! ఎందుకు వెనకపడిందో? ఆమెకే తెలి యాలి!

-రాధ